పల్లెసృజన

# 40వ చిన్న శోధయాత్ర – జ్ఞాన యాత్ర

**25-27 ఫిబ్రవరి, 2022 తేదీలలో**

# ఏపూరు నుండి సోమశిల వరకు

**శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్**

**25-27 ఫిబ్రవరి, 2022**

**40వ చిన్న శోధయాత్ర**

| | |
|---|---|
| తేదీలు | : **25-27 ఫిబ్రవరి, 2022** |
| యాంత్ర జరిగే ప్రాంతాలు | : **ఏపూరు - గోనుపల్లి - తీగచెర్ల - కుల్లూరు - సోమశిల** |
| సమావేశ స్థలం | : **ఏపూరు (రాపూరు - సోమశిల రోడ్డు)** |
| యాత్ర ప్రారంభం | : **శుక్రవారం, 25 ఫిబ్రవరి, 2022 ఉదయం 8 గంటలకు 'ఏపూరు' నుండి** |
| యాత్ర ముగింపు | : **ఆదివారం 27, ఫిబ్రవరి, 2022 సాయంత్రం 5 గం.లకు 'సోమశిల' వద్ద.** |
| మొత్తం దూరం | : **దాదాపు 52 కి.మీ.** |
| రోడ్డు మ్యాప్ | : https://maps.app.goo.gl/b3ToS7jSNdyL18YC6 |

**చిన్న శోధయాత్ర ప్రారంభ స్థలానికి చేరుకోవటం:**

'ఏపూరు' గ్రామం చేరుకోవడానికి రోడ్డు సౌకర్యం కలదు. సమీప రైల్వే స్టేషన్ 'గూడూరు' (45 కి.మీ.), సమీప విమానాశ్రమయం 'తిరుపతి' (90 కి.మీ.), ఏపూరు నెల్లూరుకు 75 కి.మీ., కడపకు 115 కి.మీ. దూరంలో కలదు. ఈ రెండు పట్టణాల నుండి బస్సు, రైలు సౌకర్యాలు కలవు. బస్సులో రావాలి అనుకున్న వారు మొదట నెల్లూరు చేరుకోవాలి. నెల్లూరు నుండి 'రాపూరు'కు బస్సులు చాలా ఉంటాయి (70 కి.మీ.). పైన చెప్పిన ఏ పట్టణం నుంచైనా 'రాపూరు'కు చేరుకోవచ్చు. యాత్ర ప్రారంభించబోయే 'ఏపూరు' గ్రామం 'రాపూరు' నుండి కేవలం 10 కి.మీ. దూరంలో ఉంటుంది. రాపూరు నుండి సోమశిల వెళ్ళే బస్సులన్నీ 'ఏపూరు'లో మీదుగా వెళ్తాయి. ఏపూరు గ్రామంలో యాత్ర ప్రారంభ సమావేశం ఎక్కడ ఏర్పాటు చేసినది మీకు తెలియజేయ బడుతుంది. ఏపూరుకు ఉదయం 8 గంటల లోగా చేరుకునేలా ఏర్పాట్లు చేసుకో గలరు. మీరు ప్రారంభ సమావేశానికి హాజరయ్యే లోపల మీ ఉదయం అల్పాహారం ముగించుకుని చేరుకో గలరు.

**తిరుగు ప్రయాణం:**

27 ఫిబ్రవరి, 2022 సాయంత్రం 5 గంటల నుండి యాత్రికులు తమతమ నివాస స్థలానికి చేరుకోవటానికి 'సోమశిల' మరియు 'ఆత్మకూరు' (42 కి.మీ.) బస్సు మార్గం ద్వారా చేరుకోవచ్చు. ఆత్మకూరు నుండి హైదరాబాద్ (450–485 కి.మీ.)కు బస్సు మార్గంలో ప్రయాణించవచ్చు. సమీప రైల్వే స్టేషన్ ఆత్మకూరు (నెల్లూరు) (52కి.మీ.) చేరుకుని రైలు ప్రయాణం ద్వారా మీ నివాసాలకు చేరుకోవచ్చు. విమాన మార్గంలో వెళ్ళాలి అనుకున్న వారు ఆత్మకూరు నుండి తిరుపతి (145 కి.మీ.) చేరుకుని అక్కడి నుండి విజయవాడ (310 కి.మీ.) తిరుగు ప్రయాణం కొనసాగించవచ్చు.

**చిన్న శోధయాత్ర క్రింద వివరించిన తేదీలలో ఈ గ్రామాల గుండా కొనసాగుతుంది:**

**25 ఫిబ్రవరి, 2022** : **ఏపూరు, గుండవోలు, అఖిలవలస, ఓబులాయపల్లి, పెనుబర్తి, గోనుపల్లి.**

**26 ఫిబ్రవరి, 2022** : **తీగచెర్ల, కొత్తూరుపల్లి, ఎర్రబల్లి, వెంకట రామరాజు పేట, మాదన్నగారి పల్లి, కుల్లూరు.**

**27 ఫిబ్రవరి, 2022** : **రాజుపాలెం, సోమశిల.**

**యాత్రా మార్గంలో మీరు చూడ గల విశేషాలు:**

వ్యవసాయ క్షేత్రాలవు, మామిడి, నిమ్మ తోటలు, వరి, పుచ్చకాయల తోటలు, గ్రామీణ జీవనం, కొండ ప్రాంతాల గుండా ప్రయాణం, వ్యవసాయదారులు, గ్రామీణ మహిళలు, చిన్నారులతో మమేకమై మీ యాత్రను కొనసాగించవచ్చు.

**బ్రోచర్:**

యాత్రకు సంబంధించిన అన్ని వివరాలతో కూడిన బ్రోచర్‌ను 'పల్లెసృజన' వెబ్‌సైట్ http://www.pallesrujana.org/sodhyatra.html **హెూం పేజిలో ఈ బ్రోచర్ ను చూడటం ద్వారా మీ యాత్ర ఇంకా శోభాయమానంగా చేసుకోవడానికి అవసరమైన ఏర్పాట్లు చేసుకోవచ్చు. అందులో గత చిన్న శోధ యాత్రల్లో పాల్గొన్న యాత్రీకుల అభిప్రాయాలను కూడా తెలుసుకోవచ్చు.**

**అడ్మినిస్ట్రేషన్:**

యాత్రలో పాల్గొనాలి అనుకునేవారు ఒక్కొక్కరు రిజిస్ట్రేషన్ రుసుము రూ. 500/-లు యాత్ర ప్రారంభం అయ్యే ముందు చెల్లించాల్సి ఉంటుంది. ఈ యాత్రలో యాత్రీకుల భోజన సౌకర్యాల కొరకు రూ. 800 నుండి రూ. 1000 వరకు అయ్యే అవకాశం వుంటుంది. ఈ సొమ్మును యాత్రీకులలో కొందరు సేకరించి, యాత్రా ఖర్చులను ముగింపు రోజున అందరికీ తెలియజేస్తారు.

**మీ యాత్రను రిజిస్టర్ చేసుకోవడం - విరమించుకోవడం:**

మీరు 'పల్లెసృజన' వెబ్‌సైట్ .... ద్వారా యాత్రలో పాల్గొనాలన్నా, రిజిష్టర్ చేసుకున్న వారు యాత్ర విరమించుకోవాలన్నా ఈ లింక్ https://forms.gle/JmkACyxQ7rnsDtU4A పైన క్లిక్ చేసి తెలియజేయవచ్చు.

**రిజిస్ట్రేషన్‌కు చివరి తేది 24 ఫిబ్రవరి, 2022 మధ్యాహ్నం వరకు.**

యాత్రలో మీరు పాల్గొనే విషయాన్ని 'పల్లెసృజన' బృందం మీకు తెలయజేయబడుతుంది. ఒకవేళ మీరు యాత్రను విరమించుకున్నా కూడా మీకు తెలియజేయ బడుతుంది. ఈ అవిషయాలను వీలైనంత త్వరగా మాకు తెలియజేయాలి. మీరు బయలుదేరే స్థలం, యాత్రా స్థలానికి చేరుకునే మార్గం వివరాలను 'పల్లెసృజన' బృందంతో లేదా మీ తోటి యాత్రీకులతో పంచుకో గలరు.

ఈ 40వ చిన్న శోధయాత్రకు సంబంధించిన 'వాట్సప్ గ్రూప్' 16 ఫిబ్రవరి, 2022 నుండి పని చేస్తుంది. యాత్ర రిజిష్టర్ చేసుకున్న సభ్యులందరూ ఆ గ్రూప్‌లో చేర్చబడతారు. మీరు ఆ గ్రూప్ ద్వారా మీ అభిప్రాయాలు, సూచనలు తెలుసుకో గలరు. మీ యాత్ర నిర్ధారణ విషయం కూడా ఆ గ్రూపు ద్వారానే తెలియజేయ బడుతుంది.


**ఇతర వివరాల కొరకు ఇ-మెయిల్ లేదా ఫోన్ ద్వారా సంప్రదించ గలరు:**

**బ్రిగేడియర్ పి. గణేశం, 9866001678,** ఇ-మెయిల్ : president@pallesrujana.org

**అంజిరెడ్డి, 9966646276,** ఇ-మెయిల్ : anjireddy.boddu@gmail.com

**సుదర్శన్, 9966587005,** ఇ-మెయిల్ : govulas@gmail.com


## గత శోధయాత్రలోని కొన్ని దృశ్యాలు







